ONE PERSON CAN MAKE DIFFERENCE

B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబర్ 24, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# బీజేపీ మహా విజయం

**మహారాష్ట్రలో మహాయుతి కూటమి హవా.. 288 స్థానాలకు ఏకంగా 233 కైవసం**

**49 సీట్లతో కుదేలైన ఎంవీఏ కూటమి. జార్ఖండ్‌ను నిలుపుకున్న ఇండియా కూటమి**

**56 అసెంబ్లీ స్థానాలతో ఘనవిజయం .. బీజేపీని మట్టి కరిపించిన హేమంత్**



**మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హెూరాహెూరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలమైంది. ప్రధాన ప్రతిపక్ష హెూదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ దక్కకపోవడం విశేషం. అయితే, మహారాష్ట్రలో తలబొప్పి కట్టిన విపక్ష ఇండియా కూటమికి జార?ండ్ ఫలితాలు ఊరటనిచ్చాయి. జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హెూరాహెూరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది.**

ముంబై/రాంచీ: మహారాష్ట్రపై కాషాయజెండా నిండుగా రెపరెపలాడింది. హెూరాహెూరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో బీజేపీ సారథ్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. ఏకంగా నాలుగింట మూడొంతుల సీట్లు ఒడిసిపట్టింది! శనివారం వెల్లడైన ఫలితాల్లో 288 స్థానాలకు గాను ఏకంగా 233 సీట్లను కైవసం చేసుకుని దుమ్ము రేపింది. అధికార కూటమి దెబ్బకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కకావికలైంది. కేవలం 49 సీట్లకు పరిమితమై ఘోర పరాజయం చవిచూసింది. ఉదయం ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచీ ఆద్యంతం బీజేపీ కూటమి జోరే కొనసాగింది. రౌండు రౌండుకూ ఆధిక్యాన్ని పెంచుకుంటూ మధ్యాహ్నానికల్లా మెజారిటీ మార్కు 145ను, ఆ తర్వాత చూస్తుండగానే 200 స్థానాలనూ దాటేసింది. చివరికి 233 స్థానాలు సొంతం చేసుకుంది. ఇటీవలి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ తాజాగా మహారాష్ట్రలోనూ దక్కిన అఖండ విజయంతో అంతులేని సంబరాల్లో మునిగిపోయింది. ఆ పార్టీ 149 సీట్లలో పోటీ చేయగా ఏకంగా 132 చోట్ల విజయం సాధించడం విశేషం! మహారాష్ట్రలో ఆ పార్టీకి ఇన్ని అసెంబ్లీ సీట్లు రావడం ఇదే తొలిసారి. బీజేపీ భాగస్వాములైన సీఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 57, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. మహాయుతి అభ్యర్థుల్లో ఏకంగా 15 మంది లక్షకు పైగా మెజారిటీ సాధించడం విశేషం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఈ ఫలితాలు బీజేపీకి ఎనలేని ఉత్సాహాన్ని అందించాయి. మరోవైపు 101 సీట్లలో బరిలో దిగిన ఎంవీఏ కూటమి సారథి కాంగ్రెస్ కేవలం 16 సీట్లే నెగ్గింది. పీసీసీ చీఫ్ నానా పటోలే అతి కష్టమ్మీద గట్టెక్కగా పృథ్వీరాజ్ చవాన్, బాలాసాహెబ్ థోరట్ వంటి దిగ్గజాలు ఓటమి చవిచూశారు. ఎంవీఏ భాగస్వాముల్లో 95 స్థానాల్లో పోటీ చేసిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన 20, 86 చోట్ల బరిలో దిగిన రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం 10 చోట్ల విజయం సాధించాయి. ఈ ఫలితాలు ఉద్ధవ్ రాజకీయ భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడమే గాక శరద్ పవార్‌కు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి తెర దించాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన ప్రతిపక్ష హెూదాకు కావాల్సిన 29 స్థానాలు విపక్షాల్లో ఏ పార్టీకీ

(మిగతా 2వ పేజీలో)


# ప్రత్యర్థుల్ని మట్టికరిపించిన సోరెన్ దంపతులు



న్యూఢిల్లీ: 'కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. బండ్లు ఓడలు.. ఓడలు బండ్లుగా మారుతాయి' అనే సామెత జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ విషయంలో అక్షర సత్యమైంది. ఏడాది క్రితం మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ జైలు పాలయ్యారు. ఇప్పుడే అదే హేమంత్ సోరెన్ మరోసారి సీఎం కుర్చీని అధిష్టించనున్నారు. జార?ండ్ ఎన్నికల ఫలితాల్లో హేమంత్ సోరెన్ పార్టీ జారండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అత్యధిక స్థానాల్ని కైవసం చేసుకుంటుంది. దీంతో హేమంత్ సోరెన్ సీఎంగా రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఈ సందర్భంగా తన రాజకీయ జీవితంలో హేమం?త్ సోరెన్ ఎదుర్కొన్న గడ్డ పరిస్థితుల్ని ఆయన పార్టీ కార్యకర్తలు గుర్తు చేసుకుంటున్నారు. ఏడాది క్రితం జైలు పాలైన సోరెన్.. ఎన్నికల్లో సత్తా చాటి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఏడాది క్రితం జైలు పాలైన సోరెన్

ఈ ఏడాది జనవరిలో భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఆయన స్థానంలో తొలుత సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను ముఖ్యమంత్రిని చేస్తారని ఊహాగానాలొచ్చాయి. దీనిపై సోరెన్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు తాను వ్యతిరేకమంటూ సోరెన్ తోటికోడలు సీతా సోరెన్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు విభేధించారు. బీజేపీలో చేరారు. దీంతో ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) సీనియర్ నేత, రవాణాశాఖ మంత్రి చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత తన భర్తను అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ ప్రతిపక్షాలతో కలిసి హేమంత్ సోరెన్ కల్పనా సోరెన్ కేంద్రంపై తిరుగుబాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టారు. హేమంత్ సోరెన్ అరెస్ట్ అయిన ఐదు నెలల తర్వాత ఈ ఏడాది జూన్‌లో జార?ండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రాథమికంగా విచారణలో నిర్ధోషిగా పరిగణించింది. ఇలాంటి నేరానికి పాల్పడే అవకాశం లేదని కోర్టు పేర్కొంది. దీంతో దాదాపు 5 నెలల అనంతరం జైలు నుంచి బయటకు వచ్చారు. తనను తప్పుడుగా ఇరికించారని.. రాజకీయ నేతలు, సామాజిక కార్యకర్తల గొంతు నొక్కుతున్నారని.. జైలు నుంచి విడుదలైన అనంతరం హేమంత్ ఆరోపించారు. హేమంత్ సోరెన్ రాకతో చంపై సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. హేమంత్ సోరెన్ మరో మారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దీన్ని జీర్ణించుకోలేని చంపై సోరెన్ జేఎంఎంకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. హేమంత్ సోరెన్ కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్షాలతో కలిసి కూటమిగా ఏర్పడ్డారు. కల్పనా సోరెన్ ఒక్కరే 200పై చీలూకు ఎన్నికల ప్రచారాలతో హెూరెత్తించారు. ఇలా ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పటికి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్ పార్టీని ముందుండి నడిపించారు. తాజా, ఎన్నికల్లో అద్భుత ఫలితాల్ని రాబట్టారు. దీంతో రెండో దఫా సీఎంగా హేమంత్ సోరెన్ బాధ్యతలు చేపట్టనున్నారు.



## మహారాష్ట్ర ప్రగతి పథాన్ని ఎన్నుకుంది

**మహాయుతి విజయంపై పవన్ హర్షం**

**ఏపీ డిప్యూటీ సీఎం ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల విజయం**



## రేవంత్ ప్రచారం పనిచేయలేదు

**కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి**



**కొడంగల్‌లో ఫార్మాసిటీ కాదు..**

# పారిశ్రామిక కారిడార్

- నా ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతా..?
- వామపక్ష పార్టీల నాయకులతో సీఎం రేవంత్
- డిసెంబరు 1 – 9 వరకు ఏడాది సంబరాలు
- 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో భారీ సభ
- పలువురికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత
- 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- 30న పాలమూరులో రైతుల అవగాహన సదస్సు
- హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాలు
- 1న టెండర్లకు వెళ్లాలి.. అధికారులతో భేటీల్లో సీఎం
- రాష్ట్రంలో 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెల్లడించిన అధికారులు


హైదరాబాద్, నవంబరు 23 : కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టతనిచ్చారు. అక్కడ ఏర్పాటు చేసే ది పారిశ్రామిక కారిడారేనని, ఫార్మా సిటీ కాదని తేల్చిచెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తా మన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా ని యోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, అక్కడి యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. “నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడ తాను?” అని ప్రశ్నించారు. శనివారం సచివాలయంలో తనను కలిసిన వామపక్ష పార్టీల నేతలతో

(మిగతా 2వ పేజీలో)

# వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

**జగన్ పార్టీలో లెక్కకు మించి భూ రాబందులు**

**కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం: టీడీపీ**



అమరావతి, నవంబరు 23 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టం వల్ల భూములు కబ్జా చేసేవారికి కఠిన శిక్షలు పడతాయని తెలుగుదేశం పార్టీ పేర్కొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన భూ కబ్జాదారుల దుర్మార్గాలను అడ్డుకోవడానికే కొత్త చట్టం వచ్చిందని ఆ పార్టీ వ్యాఖ్యానించింది. శనివారం ఇక్కడ ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య విలేకరులతో మాట్లాడారు. “కొత్తగా తెచ్చిన భూ దురాక్రమణ నిరోధక చట్టం ప్రకారం భూములు కబ్జా చేస్తే పది నుంచి 14 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు పడతాయి. అధికారులు ఎవరైనా దీనికి సహకరిస్తే వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతోపాటు ఏడేళ్ల వరకూ జైలు శిక్ష పడుతుంది. పేదలు, సామాన్యుల భూములకు రక్షణ కల్పించడానికే కూటమి ప్రభుత్వం ఈ చట్టం తెచ్చింది. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం నలుమూలలా భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రికి రాత్రి భూమి రికార్డులు మార్చివేసి భూములు కొట్టేశారు. ఉత్తరాంధ్రలో

(మిగతా 2వ పేజీలో)

# కొడంగల్‌లో ఫార్మాసిటీ కాదు.. పారిశ్రామిక కారిడార్

సీఎం రేవంత్ పై విధంగా వ్యాఖ్యానించారు. సేకరిస్తున్న భూములకు అందించే పరిహారాన్ని పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. లగచర్ల ఘటనలో కుట్ర చేసిన వారిని వదిలిపెట్టబోమన్న సీఎం.. ఈ ఘటనలో రైతులపై నమోదైన కేసుల విషయాన్ని పరిశీలిస్తామన్నారు. కాగా లగచర్ల ఘటన, అనంతర పరిణామాలపై సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు సహా పలువురు వామపక్ష నేతలు సీఎంకు వినతిపత్రం అందించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో అధికారం చేపట్టి డిసెంబరు 7నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం సాయంత్రం సచివాలయంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలన్నారు.



### 4న పెద్దపల్లిలో సభ..

తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. డిసెంబరు 4న పెద్దపల్లి జిల్లాల్లో యువతతో విజయోత్సవ సభ జరపాలని నిర్ణయించారు. అదే వేదికగా గ్రూప్-4తోపాటు వివిధ పోస్టులకు ఎంపికైన 9వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక డిసెంబరు 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. డిసెంబరు 9న సచివాలయం ముఖద్వారం ఎదుట ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని సీఎం నిర్ణయించారు. ఆరోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉ ద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని సూచించారు.

### శాఖలవారీగా ప్రగతి నివేదికలు..

డిసెంబరు 1 నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు సీఎం సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. తమ శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతోపాటు భవిష్యత్తు ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. డిసెంబరు 7 నుంచి మూడు రోజులపాటు సచివాలయ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిర్టిసలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మూడురోజులపాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టిపడే కార్యక్రమాలతోపాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, డ్రోన్ షోలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో నిర్వహించ తలపెట్టిన రైతు సదస్సును 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని రైతులందరూ పాల్గొనేలా చూడాలన్నారు. దీనిని బహిరంగ సభలా కాకుండా వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహన కలిగించేలా అవగాహన సదస్సుగా నిర్వహించాలని సూచించారు. ఈ అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అధికారులతో రేవంత్ సమావేశమయ్యారు.

### హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీలు

హైదరాబాద్ నగరం తాగునీటి అవసరాల కోసం కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల నుంచి 20 టీఎంసీల గోదావరి నీటి తరలింపునకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుందనే వివరాలతోపాటు నీటి లభ్యతపై అధ్యయనం చేయాలన్నారు. డిసెంబరు 1న టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ మేరకు శనివారం తన నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

### తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించిన సీఎం

సచివాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహ పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం మరోమారు పరిశీలించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం విగ్రహ పనుల వద్దకు వెళ్లారు.

### 23 లక్షల మందికి రుణమాఫీ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం కింద ఇప్పటివరకు 23 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాల పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొన్నిచోట్ల కొంతమందికి రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. రుణమాఫీ జరగలేదంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో.. పథకం కింద ఇప్పటివరకు జరిగిన మాఫీ వివరాల నివేదికను అధికారులు ముఖ్యమంత్రికి అందజేశారు.

# చిన్న కాళేశ్వరానికి రూ. 571 కోట్లు

**మిగులు పనుల పూర్తికి పాలనా అనుమతులు**

**రెండేళ్లలో 45 వేల ఎకరాలకు నీరు**

**సమీక్షలో మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు వెల్లడి**



హైదరాబాద్: చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మిగులు పనుల పూర్తికి ప్రభుత్వం రూ.571 కోట్లతో పాలనాపర అనుమతులు జారీ చేసిందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. మంథని నియోజకవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయడానికి 2007లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకి సంబంధించిన 75 శాతం పనులు పూర్తయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టును ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో చేర్చి సత్వరం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీధర్‌బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శనివారం జలసౌధలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి 45 వేల ఎకరాలకు సాగునీరు, 0.5 టీఎంసీలను తాగునీటి అవసరాలకు అందిస్తామన్నారు. గోదావరి నుంచి అప్రోచ్ కాల్వ ద్వారా నీళ్లను కన్నెపల్లి వద్ద ఒకటో పంప్‌హౌస్‌కి తరలించి అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు, ఆ తర్వా త రెండో పంప్‌హౌస్‌కి ఎత్తిపోస్తారు. మొత్తం 4.2 టీఎంసీలను రెండో పంప్‌హౌస్‌కు పంప్‌చేస్తారు. కాగా, వరదకు తెగిపోయిన రుద్రారం చెరువు పునరుద్ధరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

### శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు

మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ కింద 28,800 ఎకరాల ఆయకట్టు ఉంది. డీ%-%83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు చేరుకోవాలి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28,800 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. కాలక్రమేణా కాల్వల్లో పూడిక చేరడంతో నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదు. గుండారం చెరువు నుంచి చివరి వరకు మరమ్మతులు చేసినీటి సామర్థ్యాన్ని పెంచాలని శ్రీధర్ బాబు ఆదేశించారు.

# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**పథకాల అమలు ప్రభుత్వ విచక్షణాధికారమని వెల్లడి**

**అందులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పిన హైకోర్టు**

**ప్రతీ అంశానికి గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**అవినీతి జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచన**



హైదరాబాద్: గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో.. దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) సభ్యులుగా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు.

### పారదర్శకంగానే అమలు: ఏఏజీ

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధం. ఇష్టం వచ్చిన వారిని, పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుంది. గ్రామ సభలు, వార్డు కమిటీల ప్రస్తావన లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సరికాదు. ఈ కమిటీలను రద్దు చేయాలి'అని కోరారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది. ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

### గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు..

'పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 6(8) ప్రకారం లబ్దిదారుల ఎంపికకు గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు. ఈ కేసులో పంచాయతీలో కార్యదర్శి, మున్సిపల్ వార్డులో వార్డుస్థాయి అధికారి ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తారు. యాప్‌లో కుటుంబంతోపాటు ఆదాయ వివరాలను నమోదు చేస్తారు. అర్హత ప్రమాణాల ప్రకారం లబ్దిదారులను నిర్ధారిస్తారు. పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. యాప్, కమిటీలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. ఇలా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. నచ్చిన వారిని కమిటీలు ఎంపిక చేసుకుంటాయని, పిటిషనర్లు భయపడటం అర్థంలేనిది'అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

# బీజేపీ మహా విజయం

దక్కకపోవడం విశేషం. ఇండియా కూటమికి ఫలితాలు ఊరటనిచ్చాయి. అక్కడ జేఎంఎం సారథ్యంలోని ఇండియా కూటమి హోరాహోరీ పోరులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని నిలువరించి అధికారాన్ని నిలబెట్టుకుంది. 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 56 చోట్ల విజయం సాధించింది. కూటమి సారథి జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) దుమ్ము రేపింది. 43 స్థానాల్లో బరిలో దిగిన సీఎం హేమంత్ సోరెన్ పార్టీ ఏకంగా 34 సీట్లలో విజయ కేతనం ఎగరవేయడం విశేషం. దాని భాగస్వాముల్లో 30 చోట్ల పోటీ చేసిన కాంగ్రెస్ 16, 6 చోట్ల బరిలో దిగిన ఆర్జేడీ 4, 4 చోట్ల పోటీ చేసిన సీపీఐ (ఎంఎల్-ఎల్) 2 స్థానాలను గెలుచుకున్నాయి. ఎన్డీఏ కూటమి కేవలం 23 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 21 చోట్ల గెలుపొందింది.

# మహారాష్ట్ర ప్రగతి పథాన్ని ఎన్నుకుంది

**మహాయుతి విజయంపై పవన్ హర్షం**

**ఏపీ డిప్యూటీ సీఎం ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల విజయం**

అమరావతి, నవంబరు 23 : మహారాష్ట్ర ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమికి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ ఘన విజయం ప్రధాని మోదీ దూరదృష్టి గల నాయకత్వంపై మహారాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. మహాయుతి అభ్యర్థులకు మద్దతుగా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. మహారాష్ట్రలోని తెలుగువారి అభివృద్ధి, సంక్షేమం కోసం కొత్త ప్రభుత్వం కృషి చేయాలని, మహారాష్ట్ర-ఏపీ మధ్య పరస్పర సహకారాన్ని కొనసాగించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

### వంద శాతం స్ట్రైక్‌రేట్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా ప్రచారం చేసిన అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. డేగ్లూర్, భోకర్, లాతూర్, షోలాపూర్ నగరంలోని మూడుస్థానాలు, బల్లార్‌పూర్, చంద్రాపూర్, పుణె కంటోన్మెంట్, హడ్సర్‌పూర్, కస్బాపేట్ నియోజకవర్గాల్లోని మహాయుతి అభ్యర్థులను గెలిపించాలని పవన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అన్నింటా విజయం దక్కడంతో మరోసారి 100 శాతం స్ట్రైక్‌రేట్ అందుకున్నారు. లాతూర్ సిటీ, డేగ్లూర్ అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ తొలిసారి విజయం సాధించడం గమనార్హం.

# రేవంత్ ప్రచారం పనిచేయలేదు

**కాంగ్రెస్ అబద్ధాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు: కిషన్‌రెడ్డి**




హైదరాబాద్, నవంబరు 23 : మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం పనిచేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కోసం రేవంత్, తెలంగాణ ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలుచేసి మహారాష్ట్ర పంపించినా.. అది కూడా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అనేక రకాల తప్పుడు ప్రచారం చేసినా అక్కడి ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వంలోని డబు ల్ ఇంజన్ సర్కార్‌కే అత్యధిక ఓట్లు, సీట్లతో మరోసారి పట్టం కట్టారని చెప్పారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని, మరాఠీలకు అన్యాయం జరుగుతందని లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసి కొంత లబ్ధి పొందారు. కానీ, 5 నెలల్లోనే ప్రజలకు వాస్తవం అర్థమైంది. ఇంత పెద్ద విజయం అందించార'ని చెప్పా రు. రాహుల్ చిలకపలుకులకు, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని చేసుకుని అసత్య ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. ప్రజాతీర్పును గౌరవించకుం డా కాంగ్రెస్ నేతలు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ విమర్శించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.

### కాంగ్రెస్ కుట్రలను గుర్తించారు: డీకే అరుణ

కాంగ్రెస్ కుట్రలు, తప్పుడు ప్రచారం మహారాష్ట్ర ఎన్నికల్లో పనిచేయలేదని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టే సెంటిమెంట్ రాజకీయాలను కాంగ్రెస్ చేసిందని ఆమె ఆరోపించారు.

# వైసీపీ హయాంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

వైసీపీ మాజీ మంత్రి బొత్స కుటుంబం 2,000 ఎకరాల భూమిని కొట్టేసిందన్న ఆరోపణలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ రూ.30 కోట్ల విలువైన 160 ఎకరాల భూములను కొట్టేసి తన భర్త పేరుతో రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే... 'గుడ్‌మార్నింగ్' అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకొంటూ మరో పక్క భూములు మింగేశారు. ఇటువంటి భూ రాబందులకు వైసీపీలో లెక్కే లేదు. వీరి చేతుల్లో చిక్కుకొన్న భూములను వెనక్కు తీసుకోవడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. సామాన్యుల హక్కులను కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇన్ని దుర్మార్గాలు చేసి కూడా జగన్‌రెడ్డి ఇంకా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారు" అని ఆనంద్ సూర్య విమర్శించారు.



# మోదీ వెంటే మహారాష్ట్ర: దేవేంద్ర ఫడ్నవిస్

ముంబయి:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం,బీజేపీ సీనియర్‌నేత దేవేంద్ర ఫడ్నవిస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం(నవంబర్23) మీడియాతో మాట్లాడారు. 'మహాయుతి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ముఖ్యంగా మహిళా ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు మహారాష్ట్ర అంతా ఒక్కటిగా ఉంది. మహారాష్ట్ర మొత్తం మోదీ వెంట నిలిచింది. సీఎం పదవిపై మహాయుతి కూటమిలో ఎలాంటి గొడవ లేదు. పరస్పర అంగీకరాంతో సీఎంను ఎన్నుకుంటాం. షిండే శివసేననే అసలు శివసేన అని ప్రజలు తీర్పిచ్చారు. ఈవీఎంలు ఒక్క మహారాష్ట్రలోనే ఎలా ట్యాంపర్ అవుతాయో ఝూర?ండ్‌లో ఎందుకవవో విపక్షాలే చెప్పాలి'అని ఫడ్నవిస్ ఎద్దేవా చేశారు.



## మృతి చెందిన నిరుపేద మైనార్టీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

### సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన మైనార్టీ నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ హనీఫ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ షేక్ హనీఫ్ వివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చి తక్షణ సహాయం కింద వారికి 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో తాజ్పూర్ మైనార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## పుట్టినరోజు సందర్భంగా గులాబీ మొక్కలను అందించిన పాఠశాల ఉపాధ్యాయులు

### పాఠశాల ఆవరణలో గులాబి మొక్కలు నాటిన టి ఆర్ టి యు నేత మంగళపల్లి సురేంద్రమోహన్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండల టి ఆర్ టి యు అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనాజిపురం ఉపాధ్యాయులు మంగళపల్లి సురేంద్రమోహన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు కమిటీ ఉపాధ్యాయులు, గులాబీ మొక్కలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు పలు పాఠశాలల పూర్వ విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా విద్యతోపాటు విద్యార్థులు ఎలా బతకాలో ఎలా బతకకూడదు నేర్పిన మా గురువు మాకు చదువు తో పాటు మాకు జీవితంలో ఎన్నో తీపి జ్ఞాపకాలు గుర్తు కు ఉన్నాయని అన్నారు మా గ్రామంలో ఎంతోమందికి ఎన్నో రకాల సేవలు అందించిన మా గురువర్యులు సురేంద్రమోహన్ సార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు అని పోస్టులు పెట్టారు పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు, భువనగిరి మండల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## ఎస్ ఎన్ జి ఇన్ఫ్రా అధినేత సుర్వి సురేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ -మద్ది ప్రభాకర్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) ఎస్ ఎన్ జి ఇన్ఫ్రా అధినేత యువ పారిశ్రామికవేత్త సుర్వి సురేష్ గౌడ్ (సూర్య భాయ్) 37 వ జన్మదినం సందర్భంగా యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్. పోచంపల్లి మాజీ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మద్ది ప్రభాకర్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గణేష్ సాగర్ మాట్లాడుతూ ఎస్ ఎన్ జి ఇన్ఫ్రా అధినేత సుర్వి సురేష్ గౌడ్ రెడ్ మిక్స్ వ్యాపారంలో ఎన్నో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేశారని జిల్లాలో అనేక గ్రామపంచాయతీల నిధులు లేకున్నా , బిల్లులు ఆలస్యమైన,గ్రామాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో సర్పంచులకు కాంట్రాక్టర్లపై నమ్మకంతో ఎన్నో సిసి రోడ్లుకు తన రెడ్ మిక్స్ ను అందిస్తూ గ్రామాల అభివృద్ధిలో తన కృషి ఉందని సుర్వి సురేష్ గౌడ్ (సూర్య భాయ్)ను కొనియాడారు గణేష్ సాగర్ ఈ కార్యక్రమంలో బండి మహేష్, పోచంపల్లి మాజీ గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## డా, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ లో రక్తదాన శిబిరం

### రక్తదానానికి యువత ముందుకు రావాలి: పల్లె రవికుమార్ గౌడ్


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు శంకరాచారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఒకరి ప్రాణం నిలబడుతుందని రక్తదానాలకి యువత ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి, శ్రీరాములు నరసింహ ముదిరాజ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, నీళ్ల లింగస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ తాటూరి పరమేష్, పూదరి సైదులు, యముడాల రాణి తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న పేదలకు అండగా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్

### ఎల్ఓసి ద్వారా రూ.3 లక్షలు, సీఎంఆర్ఎఫ్ చెక్కు ద్వారా 60 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ , నవంబర్ 23:- (వార్త మిర్రర్)నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన శీలం వెంకటయ్య గత 20 సంవత్సరాలుగా గణేష్ భవన్ హోటల్లో పని చేస్తూ జీవితం కొనసాగిస్తున్నాడు. ఇటీవల అనారోగ్య కారణంగా నిమ్స్ హాస్పటల్లో చేరడంతో విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గౌని సుధారాణి రాజా రమేష్ యాదవ్ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి తెలియజేసి వారి కుటుంబ పరిస్థితుల గురించి వివరించి వారికి తక్షణ సాయం కింద 3 లక్షల రూపాయల పైచిలుకు ఎల్ఓసిని శుక్రవారం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని జై వీర్ అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లో చేయించుకున్న బిల్లులకు సీఎంఆర్ఎఫ్ 60 వేల రూపాయల చెక్కు రాగా శుక్రవారం ఉదయం శీలం వెంకటయ్య పనిచేసిన గణేష్ భవన్ దగ్గరకు వారి కుటుంబ సభ్యులను పిలిపించి శీలం వెంకటయ్యకు అక్కడే చెక్కును అందజేశారు. అంతేకాకుండా అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ సన్నివేశాన్ని చూసిన అక్కడ ఉన్న ప్రజలందరూ ఎమ్మెల్యే జయవీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సామాన్యుల పట్ల ఎమ్మెల్యే దాతృత్వంనీ అందరూ అభినందించారు. నియోజవర్గ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపదొచ్చిన ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో



నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, హాలియ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సాగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణా, కాంగ్రెస్ నాయకులు పొదిల కృష్ణ, మురళి కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి రంజిత్, సురభి హరిబాబు, కరెడ్ల నరసింహ, మహేష్ , శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అల్లీపూర్ లో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నవంబర్ 23, 24 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను సుతారి తిరుపతిరెడ్డి నిర్వహించారు. ఈ పోటీలకు 27 జట్లు తలపడ్డాయి. ఈ పోటీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల స్నేహభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. వాలీబాల్ ఆర్గనైజర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటలు ఆడటం వల్ల భవిష్యత్తులో అనేక ఉపయోగాలు ఉండే అవకాశం ఉంటుందని, అలాగే స్నేహ భావాన్ని కూడా పెంపొందించుకునే అవకాశం ఉంటుందని క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, మండల కోఆప్షన్ మేంబర్ ఎంఎం ముఖిద్, జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమ్మడి వాలిబాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల ప్రవీణ్, జాన గోపి, అంగడి పరమేశ్వర్, గొడ్డండ్ల రాజగోపాల్, మాల్యాపు



మురళి, పచ్చుడాల శివ, వేముల సతీష్, బర్ల లవన్, మోహిద్, సింగిడి సురేష్, లోకిని రాజేందర్, బత్తుల దేవి, బోగ నరసయ్య, ఇంగ్లీష్ రమేష్, అల్లీపూర్ ఉన్నత పాఠశాల పిడి కృష్ణ ప్రసాద్, పిడీలు లక్ష్మి రాం నాయక్, విశ్వ ప్రసాద్, లక్ష్మణ్, ప్రతాప్, శ్యాంసుందర్, అరుణ్, అజయ్, రాము, అనుప్ రెడ్డి క్రీడాకారులు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా..ఐక్యత ఫౌండేషన్.

కల్వకుర్తి నవంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్ లోని ఐదవ రోజు కొనసాగుతున్న ఉచిత కమిటీ వైద్య శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్సుంకిరెడ్డితో పాటు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్ర శేఖర్ కూడా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూనియోజకవర్గంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాననినియోజకవర్గ మారుమూల గ్రామాల ప్రతి నిరుపేద కుటుంబానికి మా ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య సేవలను అందించే ప్రయత్నం చేస్తున్నామని వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో వైద్యంతో పాటు,నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించి కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య,వైద్య, ఉపాధి రంగాలలో సేవలు అందించేవిధంగా ముందుకు సాగుతామని తెలియజేశారు.ఉచిత కంటి శిబిరంలోఈరోజుతో సుమారు 3500 మంది వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారనివీరిలో 2500 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగాదాదాపు 1800 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని ఇప్పటి వరకు కంటి శుక్లాల సర్జరీకి 100 కి పైగా సెలెక్ట్అయ్యారనివీరందరికీ 27 వరకు ఆపరేషన్లు పూర్తి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్ర శేఖర్ గారితో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,జైపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,శ్రీనివాస్



రెడ్డి,చంద్ర శేఖర్,ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,మైసయ్య, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,ఇమ్రాన్,కొండల్ యాదవ్,రమేష్ నాయక్, మల్లయ్య,రఘు,శేఖర్, యాదయ్య, శ్రీపతి,శ్రీను,నరేష్,మహేష్,కాకిశివ,భాస్కర్,కళ్యాణ్,లతో పాటు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

మిర్యాలగూడ నవంబర్ 23:-( వార్త మిర్రర్ ప్రతినిధి) ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న బండా సర్దార్, వల్లపు కామేశ్వరరావు అనే ఇద్దరిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తూ దామరచర్ల, మిర్యాలగూడ మండలాలలోని చుట్టు పక్కల గ్రామాలలో అమాయక రేషన్ కార్డు దారుల నుండి మోసపూరితంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా ఇద్దరు తరలిస్తున్నారన్నారు. దామరచర్ల మండలం బండావత్ తండాకు చెందిన బండావత్ సర్దార్ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు దారుల వద్ద కిలో 10 రూపాయల చొప్పున కొని దాచేపల్లికి చెందిన వారికి అమ్మి సంపాదిస్తున్నాడని తెలిపారు. సేకరించిన 10 క్వింటాళ్ల బియ్యం అక్టోబర్ 10న దాచేపల్లికి అశోక్ లెలాండ్ మిని గూడ్స్ లో తరలిస్తుండగా నరసాపురం వద్ద బోల్తా పడి ఒకరు మరణించారని, వాహనంలో పిడిఎస్ తరలించిన మందపాటి నరసింహారావు, కల్లూరి లింగయ్యాలలను నవంబర్ 19న అరెస్టు చేశామని, విచారణలో బండావతు సర్దార్ పాత్ర ఉందని, పరారిలో ఉన్న సర్దార్ శనివారం ఉదయం దొరికాడని తెలిపారు. సదరు నిందితులపై



వాడపల్లి పోలీస్ వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారని తెలిపారు. వారి నుండి 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నరసింహారావు, లింగయ్యలపై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్టు, పద్ధతులు మార్చుకోకుంటే పీడి యాక్టు కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని చెప్పారు. సమావేశంలో రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్ఐ హరికృష్ణ లున్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు.. ల్యాబ్ నిర్వాహకుల ఇష్టారాజ్యం

- పలు రకాల రక్త పరీక్షల పేరు తో భారీగా వసూలు
- వైరల్ జ్వరానికి సైతం మలేరియా,డెంగ్యూ పరీక్షలు..!
- అనుమతులు లేకుండానే ల్యాబ్ లు శాంపిల్ కలెక్షన్ సెంటర్ల నిర్వహణ
- కొరవడిన వైద్యం,ఆరోగ్య శాఖ తనిఖీలు



కల్వకుర్తి నవంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- డాక్టర్ అంటే ఒక దేవుడితో సమానం పేద ప్రజల జీవితాలతో ప్రైవేట్ హాస్పిటల్ లోని కొందరు డాక్టర్లు ఆటలాడుతున్నారు.కల్వకుర్తి పట్టణ ప్రాంతాలల్లో ప్రైవేట్ వైద్యులు డయోగ్నస్టిక్,ల్యాబ్ ల నిర్వాహకులు రోగుల నుండి అందినంత దోచేస్తున్నారు.వైరల్ జ్వరంతో హాస్పిటల్ కి వెళ్లిన బాధితులకు మలేరియా డెంగ్యూ,టైఫాయిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు చెప్తున్నారు. ఆస్పత్రిలో ల్యాబ్ లేకుంటే ఫలానా ల్యాబ్ కు వెళ్లాలని సిఫారసు చేస్తున్నారు.ఇక ప్రైవేటు ల్యాబ్



నిర్వాహకులు నిర్ణీత ఫీజుల కన్నా రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కనీసం పర్యవేక్షణ తనిఖీలు లేకపోవడంతో ప్రైవేట్ వైద్యులు ల్యాబ్ లు డయోగ్నస్టిక్ కేంద్రాల నిర్వహణకు ఇష్టారాజ్యంగా రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.అనుమతులు లేని ల్యాబ్ లే ఎక్కువ..అనుమతులు లేని డయోగ్నస్టిక్ సెంటర్లు,ల్యాబ్ లు,ఆస్పత్రిలో అధిక సంఖ్యలో ఉన్నాయి. వైద్యులు ల్యాబ్ ల నిర్వహకులు కుమ్మక్కై అవసరం లేని వైద్య పరీక్షలు కూడా చేయిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ల్యాబ్ ల నిర్వాహకులు పరీక్ష ఫీజుల రూపంలో వసూలు చేసే సొమ్ములో 30 నుంచి 40 శాతం వరకు సంబంధిత వైద్యులకు కమిషన్ గా అందజేస్తున్న విషయం బహిరంగ రహస్యమే అదేవిధంగా కొంతమంది రక్త పరీక్షల పేరుతో అనుమతులు లేకుండా ల్యాబ్ లు ఏర్పాటు చేశారు.వీటి పైన గతంలో పేపర్ ప్రకటనలో వచ్చిన అధికారులు పట్టించుకోవట్లేదు.కొంతమంది వైద్యులు ఆస్పత్రి ఏర్పాటుకు అనుమతి పొంది,ల్యాబ్ లను అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రాయికల్ లో శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదినోత్సవం సందర్భంగా రాయికల్ శ్రీ సత్య సాయి భజన మండలి వారు ఇట్టి జన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. సుమారుగా 250 మంది కి పైగా భక్తులు పాల్గొన్నారు. ఉదయం ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, మధ్యాహ్నం భజన కార్యక్రమం హారతి ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీ గాజంగి అశోక్ జి, బిరుదు రాజు, సుభాష్, రాజు, మండలోజు రవి, జోగ గంగారాజ%శీ%, శ్రీరాముల సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, హనుమాండ్లు, మామిడాల భీమయ్య మరియు మహిళా కన్వీనర్లు, సేవాదళ్ సభ్యులు ఆడెపు గీత, బిరుదు రాజు, మమత, శ్రీరాముల ప్రభావతి, మామిడాల సువర్ణ, తుంపేట జల ఇతర భక్తులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం జగిత్యాల లో సంబురాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి మహాయుతి విజయం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాల లో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర లో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించిన%శీ%దుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చీటీ శేఖర్ రావు, బాషెట్టి ప్రభాకర్, నరెందులూ శ్రీనివాస్, వేములు దేవరాజం, ఎడమల వెంకట్ రెడ్డి, చిట్ల గంగాధర్, బండారి మల్లికార్జున్, కొత్తకొండ బాలన్న, సంపత్ రావు గంగారాం, మ్యాడంపెల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు...



## మేడిపల్లి మండలం మార్కెట్ కమిటీ నియామకం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 23 :

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల మార్కెట్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఇట్టి మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా మాదం వినోద్ కుమార్, ఉప అధ్యక్షునిగా మిట్టపల్లి రాజారెడ్డి, పలకవర్గం సభ్యులుగా అయిత మోహన్, ముస్కిం జలంధర్,పల్లి భీమయ్య, బల్గం రాజేష్,దాసరి గణేష్, మాలోత్ హనుమంతునాయక్, ఎండి మోబిన్ పాషా, మామిడి రమా, ఏలేటి మహేష్, సురకంటి రాజారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని శనివారం రోజున ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



## హైదరాబాద్ కలెక్టరేట్లో బీసీ కమీషన్ చైర్మన్ ను కలిసి మెమోరండం అందజేసిన రాష్ట్ర నాయకులు

హైదరాబాద్, నవంబర్ 23(వార్త మిర్రర్):హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని కలిసి రజకుల సమస్యలపై మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు. రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూలి 77 సం.ల ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్న మాకు న్యాయం చేయాలని,రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని,10 లక్షల రూ. రజక బంధు ప్రకటించాలని,45 సం.లు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభీ పోస్టులు మరియు కాంట్రాక్టు మాకే కేటాయించాలని, మండల కేంద్రంలో అధునాతన మోడ్రన్ వాషింగ్ మిషనరి ఏర్పాటు చేయాలని, 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ దృష్టికి తీసుకువెళ్లారు అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# మోసపూరిత కాంగ్రెస్ కు బుద్ధి చెప్పిన మహారాష్ట్ర ప్రజలు

### మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ సర్కార్

### ప్రజలు బిజెపితోనే అభివృద్ధి చెందుతుంది అని తెలుసుకున్నారు..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ %ణతీ%.బోగ శ్రావణిఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ...ఎంవిఏ యొక్క బూటకపు వాగ్దానాలను తిరస్కరించినందుకు మరియు అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం బీజేపీ -మహాయుతి కూటమి యొక్క దార్శనికతను ఎంచుకున్నందుకు మహారాష్ట్ర ప్రజలకు అభినందనలు. ఈ నిర్ణయాత్మక విజయం గౌరవప్రదమైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రజల అచంచలమైన విశ్వాసాన్ని నిదర్శనగా నిలుస్తుంది, ఇది నిరంతరంగా శూన్య వాక్చాతుర్యం కంటే పురోగతి మరియు వృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది.కాంగ్రెస్ దశాబ్దాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఫలితాలు స్పష్టమైన ఆదేశం, సంపన్నమైన మరియు సమ్మిళిత మహారాష్ట్ర నిర్మాణానికి బిజెపి నిబద్ధతకు బలమైన ఆమోదం. ఈ చారిత్రాత్మక క్షణం అభివృద్ధి మరియు సుపరిపాలనతో నడిచే భవిష్యత్తు కోసం ఆకాంక్షించే ప్రజలకు చెందినది.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు శ్రీ జేపీ నడ్డా జీ, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్



షా జీ, సీఎం శ్రీ ఏక్నాథ్ షిండే - ఏకనాథ సంభాజీ షిందే జీకి అభినందనలు. డిప్యూటీ సీఎంలు శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ జీ, శ్రీ అజిత్ పవార్ జీ, అంకితభావంతో ఉన్న బీజేపీ మహారాష్ట్ర, మహాయుతి కార్యకర్తలు వారి అవిశ్రాంత ప్రయత్నాల వల్ల ఇది సాధ్యమైంది, మరియు మహారాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, జగిత్యాల్ పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు దూరిశెట్టి మమత, మహిళా మోర్చా నాయకురాలు భారతీయ జనతా పార్టీ పట్టణ, జగిత్యాల నియోజకవర్గం పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆత్మ విశ్వాసమే పెట్టుబడి. ఆరు గవర్నమెంట్ ఉద్యోగాల్లో సత్తా చాటిన యువకుడు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 23:

జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన నాగుల నరేష్ జివితం ప్రతి పేదింటి బిడ్డకు ప్రేరణగా నిలుస్తోంది. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి ఏకంగా 6 గవర్నమెంట్ఉద్యోగాల్లో సత్తా చాటాడు. ప్రస్తుతం జగిత్యాల్ గురుకుల కాలేజీ లో జూనియర్ లెక్చరర్ గా పని చేస్తున్న నరేష్యూనివర్సిటీ స్థాయిలో ప్రొఫెసర్ కావడమే తన లక్ష్యం అని దాని కోసం మరింత శ్రమిస్తనని పేర్కొనడం జరిగింది.ఎ కొచింగ్ లేకుండా ఆది తెలుగు మీడియం లో చదువుకొని అద్భుతాలు సృష్టిస్తున్న నరేష్నేటి యువతరానికి ఆదర్శం వరుసగా ఆరు గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించిన నరేష్ ను బీజేపీ నేత అన్నాడి జలపతి రెడ్డి, ప్రొద్దుటూరు నారాయణ రెడ్డి (రైతు సంఘం మాజీ అధ్యక్షుడు),కృతం రఘుపతి రెడ్డి (విడిసి మాజీ చైర్మన్),దేసాయిపేట గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

## గుండెపోటుతో గల్ఫ్ కార్మికుడు మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

గత నాలుగు సంవత్సరాలుగా క్లీనింగ్ కంపెనీలో పనిచేస్తున్న షేక్ కాజా మియా 39 దుబాయిలో గుండెపోటు తో మరణించడం జరిగింది. దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి ఎన్ఆర్ఐ లు తెలిపిన వివరాల ప్రకారం నిజమాబాద్ జిల్లా మక్లూర్ మండలం మాదాపూర్ కు చెందిన షేక్ కాజా మియా 39 వయసు. ఇతడు కూతురికి పెళ్లి చేసి అప్పులు అవడంతో దుబాయ్ క్లీనింగ్ కంపెనీలో గత నాలుగు సంవత్సరాలుగా ఇంటికి వెళ్లకుండా కష్టపడుతూ అప్పులు తీర్చుకుంటున్న సమయంలో అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో గుండెపోటుతో మరణించాడు. ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు మన దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అధ్యక్షులు రవి డేవిడ్ కి, ఉపాధ్యక్షులు బాలు బొమ్మిడి కి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన అధ్యక్షులు రవి కంపెనీ యాజమాన్యంతో, మరియు భారత రాయబార కార్యాలయం వారితో, దుబాయ్ పోలీస్ వారితో పేపర్ వర్క్ త్వర త్వరగా చేపించి మృతదేహాన్ని అతి తొందరలో ఇంటికి పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు సాగర్, శ్రీనివాస్, గంగాధర్, ఎలిగేటి గంగాధర్, అజ్మన్ భరత్ రెడ్డి, సతీష్ రావు, లక్ష్మీనారాయణ, లక్ష్మీరాజ%శీ%, కంచు కొమురయ్య, మల్లన్న, మల్లేశం, నరేష్, భోగ వేణు, గణేష్, చిరంజీవి, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి మృతుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.





## సమగ్ర సర్వే డేటా ఎంట్రీ నమోదు మూడు కేంద్రాలలో ప్రారంభం

మిర్యాలగూడ నవంబర్ 23:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ మున్సిపాలిటీ లో చేపట్టిన సమగ్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సర్వేలో సేకరించిన సమాచారాన్ని పట్టణంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాల్లో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాల, మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సిస్టంలలో నమోదు కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని 33,603 కుటుంబాలను సర్వే నిర్వహించారు. సర్వే పత్రాలను పెద్ద పెట్టెల్లో భద్రపరచి డేటా ఎంట్రీ కేంద్రాలకు తరలించారు. కేంద్రాలలోసుమారు 90 కంప్యూటర్లను ఏర్పాటు చేసి సుమారు 140 కంప్యూటర్ ఆపరేటర్లతో నమోదు కార్యక్రమం ప్రారంభించారు. డేటా ఎంట్రీ పనులను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పర్యవేక్షిస్తున్నారు. శనివారం ఆయా కేంద్రాల్లో తిరిగి జరుగుతున్న ఎంట్రీ పనులను పరిశీలించారు.



## మన గోశాలకు పశుగ్రాసం అందజేసిన ఎన్ఆర్ఐ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కోల శ్రీనివాస్ గోమాతల పై తన ఉదారతను చాటుకున్నారు. రాయికల్ పట్టణ శివారులోని మన శివాలయం ఆవరణలో ఉన్న మన గోశాలలో పశుగ్రాసం కొరత ఏర్పడినట్లు తెలుసుకుని శనివారం రోజున ఒక్క ట్రాక్టర్ వరిగడ్డిని దానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గోమాత లకు గ్రాసం దానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాగే ప్రతి ఒక్కరు గోశాలకు పశుగ్రాసం అందించి గోవులను రక్షించాలని కోరారు. వీరికి మన శివాలయం తరుపున ధన్యవాదములు తెలిపారు. కోల శ్రీనివాస్ ను పలువురు గ్రామ ప్రజలు నాయకులు అభినందించారు.

## పట్టుదల ఉంటే పేదరికం అడ్డు కాదని నిరూపించిన దేవేందర్



నవాబ్ పెట్ నవంబర్ 23 వార్త మిర్రర్:-

నవబు పేట్ మండల పరిధిలోని నారెగూడ గ్రామానికి చెందిన పిరంపల్లి దేవేందర్ జూనియర్ లెక్చరర్ గా ఎంపిక కావడంతో అతని తల్లిదండ్రులు రత్నయ్య, జయమ్మ తోటి స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ దంపతుల కుమారుడు పరిగి గురుకుల పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీలో ఫ్రీ సీటు సాధించి తర్వాత డిగ్రీ నిజాం కాలేజీ మరియు ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ పూర్తి చేశాడు. పట్టుదలతో జూనియర్ లెక్చరర్ సాధించాలనే ఉద్దేశంతో ఎలాంటి కోచింగ్ లేకుండా తెలంగాణ రాష్ట్రంలో మల్టీజోన్ (2) లో జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యాడు. చాలా పేదరికంలో ఉన్నప్పటికీ అలాంటిది తనకు అడ్డు కాదని సొంతగా చదివి గురుకుల లెక్చరర్, తెలంగాణ జూనియర్ లెక్చరర్ గా రెండు ఉద్యోగాలు సాధించారు. పట్టుదల ఉంటే పేదరికం అడ్డు కాదని నిరూపించాడు దేవేందర్ మాట్లాడుతూ తనకు సహకరించిన తల్లిదండ్రులకు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానుకోటలో కేటీఆర్ సభను అడ్డుకుంటాం - గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23 ...

ఈ నెల 25న బిఆర్ఎస్ పార్టీ మానుకోటలో నిర్వహించే సభను అడ్డుకుంటామని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గిరిజన లంబాడీలను పట్టించుకోని కేటీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని హరితహారం పేరు మీద లక్షలాది ఎకరాలు గిరిజనులు సాగు చేస్తున్న భూములను గుంజుకోలేదా అని గుర్తు చేశారు, అధికారులు గిరిజనుల మీద చేసిన దాడిని అప్పుడే మర్చిపోయావా కేటీఆర్ అని తెలిపారు, ఈరోజు లగచర్ల సంఘటనలో మమ్మల్ని రాజకీయంగా వాడుకోవాలని కుట్ర చేస్తున్నారని తెలిపారు. అరెస్టు భయంతోనే కేటీఆర్ లంబాడీలను ముందు పెట్టి రాజకీయం చేస్తున్నారని వికారాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా పెట్టడం రాజకీయం కాదా అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా సమాధి చేసేంతవరకు లంబాడీలు నిద్రపోరని ఇలాంటి చిల్లర రాజకీయాలు కేటీఆర్ మానుకోవాలని లేదంటే తగిన బుద్ధి చెప్తామని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు.



## సీడ్స్ విక్రయ షాపుల్లో తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

మిర్యాలగూడ నవంబర్ 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ మిర్యాలగూడ పట్టణంలోని కిసాన్ సీడ్స్ దుకాణాన్ని శనివారం సందర్శించి సాధారణ తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా షాపులో కొన్ని కంపెనీల విత్తనాల నమూనాలను తీసి పరీక్ష నిమిత్తం ల్యాబ్ పంపడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని సీడ్స్ డీలర్లు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, లూజు సంచులలో కానీ, బిల్లులు లేకుండా కానీ విక్రయించరాదని రైతులకు పక్కా బిల్లులను ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత సీజన్లో చలి తీవ్రంగా ఉండటం వలన విత్తనాలు మొలకెత్తకుండా ఉంటాయని రైతులు 10 కిలోల విత్తనాలకు 80 గ్రాముల నైట్రిక్ ఆసిడ్ని పోసి మొలక కట్టుకోవాలని సూచించారు.



## ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ త్రిపాఠి తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్ :దేవరకొండపట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 100 పడకల ఆసుపత్రి నుంచి 200 పడకల ఆసుపత్రిగా చేయబోతున్న సందర్భంగా నేడు పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా ఆర్డీఓ రమణా రెడ్డి గారు,తహసీల్దార్ సంతోష్ కిరణ్ తో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, ఆర్డీఓ రమణా రెడ్డి తహసీల్దార్ సంతోష్ కిరణ్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్ :తిరుపతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం తిరుపతి వెంకటేశ్వర స్వామి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు.



## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 23 :

జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్, దళిత బహుజన సంఘాల నాయకులు బంగారు దీపక్, టిఆర్ఎస్ నాయకులు ఎండి నజీర్, కట్ట శేఖర్, కాటేపల్లి మల్లారెడ్డి, అడ్డగట్ల రమేష్ ,పులి తిరుపతి, అడగట్ల రవీందర్, గుడిసెల గంగాధర్, రాజు, సుద్దాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బుషిపాక గణేష్ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బిఆర్ఎస్ యువజన నాయకుడు, ఓయూ పరిశోధక విద్యార్థి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుషి పాక గణేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఒక థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రతిజ్ఞ దివస్ తో బర్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ పోటీలో నిలిచిన భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.




## ఓయూ లో సందడిగా విరాసత్ కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23..కష్టజీవి జీవన విధానమే సమాజ సంస్కృతిలో ప్రతిబింబిస్తుందని తెలంగాణా రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్ ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనవర్సిటీ బిజినెస్ మేనేజ్మెంటు విభాగం అధ్యక్షులు ప్రొ. వై జహంగీర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'విరాసత్' సాంస్కృతిక ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా డా. వెన్నెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి అత్యున్నత మానవీయ విలువలు కలిగి ఉన్నదని అన్నారు. అణచివేతకు ఎదురొడ్డి పోరాడే లక్షణం కలిగిన తెలంగాణ సమాజంలో భాగమైన విద్యార్థి లోకం ఆ విలువలను భావితరాలకు అందించడంలో ముందుండాలని ఆమె పిలుపునాచ్చారు.ఎంబీయే విద్యార్థులు పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీన్, సీనియర్ ప్రొ. శ్రీరాములు, ప్రొ. స్మితా సాంబ్రాణి, బీఓఎస్ అధ్యక్షులు, డా. విద్యాసాగర్ రావు, డా. సమున్నత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 25న జరిగే రవీంద్ర భారతిలో బీసీల సమరభేరిని విజయవంతం చేయండి

కొండ మల్లేపల్లి నవంబర్ 23 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి లో బీసీ సంక్షేమ సంఘం సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 25 సోమవారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు బీసీల సమయభేరిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమరభేరిని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో పోస్టర్, పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...దేశవ్యాప్తంగ 75కోట్ల ఉన్న బీసీ ప్రజానీకానికి బడ్జెట్ కేంద్రం 2 వేల కోట్లు కేటాయించడం బీసీ ప్రజలను అవమానం చేసినట్టని ఇప్పటికే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం చట్టసభలో బీసీలకు 50% రిజర్వేషన్లు, రాజ్యాంగ చట్టబద్ధత,బీసీలకు విద్య ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 27 నుంచి 56% పెంచాలి. చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. అనే డిమాండ్లతో అందరూ తమ విధిగా భావించి సభను విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, ఎస్ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, గిరి వెంకటయ్య గౌడ్,నాయకులు బొడ్డుపల్లి శంకర్, జట్ట మోని యాదయ్య, మేడిపల్లి



జంగయ్య, తోటపల్లి శీను, సల్లోజు శ్రీనివాసచారి, మట్టిపల్లి యాదయ్య యాదవ్,మావిళ్ళ శేఖర్ యాదవ్, సొనగంటి గోవర్ధనా చారి,కలగోని రమేష్ గౌడ్,పులిజాల గోవర్ధన్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బీజేపీ ఘనవిజయం సాధించినందుకు

### చండూరులో బిజెపి శ్రేణుల సంబరాలు

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...శనివారం వెలువడిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మహా యుక్తి కూటమి అఖండ మెజార్టీ సాధించడంతో చండూరు పట్టణ కేంద్రంలో బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో 224 సీట్లతో అధికారాన్ని దక్కించుకోవడంతో అక్కడి ప్రతిపక్షాలు కంగుతున్నాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ ప్రచారం నిర్వహించిన అసెంబ్లీ సీట్లలో మహాయుక్త కూటమి అభ్యర్థులు గెలుపొందారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ఇక్కడి ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. మహా యతి కూటమిలో భాగంగా అత్యధిక అసెంబ్లీ సీట్లు సాధించుకున్న బిజెపి కి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మహారాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో ని మహాయుక్తీ కూటమి ప్రచరంచక పాలనను అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్



బోడ ఆంజనేయులు,రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేష్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మదగొని నాగార్జున,మాజీ ఎంపీటీసీ రవిరాల శ్రీను, భూతరాజు దేవదాసు,సామ వెంకట్ రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,మండల ప్రధాన కార్యదర్శి పర్శనబోయిన శ్రీను, దోటి శివ,పేర్ల గురుస్వామి,మన్యం ప్రవీణ్,కోమటి ఓంకారం, ఇరిగి ఆంజనేయులు ,పల్లెగోని చంద్రమౌళి,గండూరు మల్లేష్, చిట్టిప్రోలు వెంకటేశం,పగిల్ల చంద్రశేఖర్,ఆవుల అశోక్,తోకల రవీందర్,పులకరం నాగరాజు, సామ సత్యనారాయణ రెడ్డి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు:::::: ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్ :దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల ఉన్నత పాఠశాల వసతి గృహాన్ని అకస్మితకంగా తనిఖీ చేసిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని ,పాఠశాలలోని,మౌలిక సదుపాయాలు ,చెత్త,మరు గుదొడ్ల,నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు.సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



దొంతినేని వెంకటేశ్వర్ రావు, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్, కస్తూర్బా ప్రిన్సిపాల్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక లో ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్,, వార్త మిర్రర్ నవంబర్ 23... బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వీట్లను పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొన్నే సంపత్, మల్లి కంటి వీరన్న, రాజకుమార్ ,మణికంఠ, పెయింటర్ శీను, గునిగంటి కేదారి, టెంపుల్ సాయి తో పాటు పలువురు పాల్గొన్నారు. బిజెపి గెలుపుతో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి ఆధ్వర్యంలో తార్నాకలో సంబురాలు......తార్నాకలో బిజెపి సంబరాలు మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి, ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పై తార్నాకలో బిజెపి నేతలు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకుంటూ పటాసులు కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, దిశా కమిటీ సభ్యురాలు శారద మల్లేష్, తార్నాక డివిజన్ అధ్యక్షులు రాము వర్మ, పోచయ్య యాదవ్, వీరన్న, సంపత్, మణికంఠ, పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లగొండలో జరిగే మాదిగల ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంకు భారీ ర్యాలీగా మిర్యాలగూడ నియోజకవర్గ మాదిగ నాయకులు కార్యకర్తలు

మిర్యాలగూడ నవంబర్ 23:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో కేంద్రంలో శనివారం జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు నియోజకవర్గ నుండి భారీ ర్యాలీతో నల్లగొండకు బయలుదేరారు. నియోజకవర్గ వ్యాప్తంగా మాడులపల్లి మండలం వేములపల్లి మిర్యాలగూడ మండలం, పట్టణం, దామరచర్ల , అడవిదేవులపల్లి, మండలాల నుండి పార్టీలకతీతంగా జరిగే ఆత్మీయ సమ్మేళనంకు మిర్యాలగూడ, నకిరేకల్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం గార సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 120 వాహనాలలో బయలుదేరారు. ఎస్సి ఏబిసిడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని మాదిగ ఉప కులాలందరికీ సమాన ఫలాలు, రిజర్వేషన్ పలాలు, దక్కాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ ఇజ్రాయిల్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గూడూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అవంతిపురం ఎంపీటీసీ సురేష్ , దైదా సోము సుందరం, మచ్చ ఏడుకొండలు, ఉబ్బపల్లి కాశయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, ఉబ్బపల్లి రాజశేఖర్, ఊర రామకృష్ణ, ఆకారపు గోపాల్, వింజమూరు లలిత, సద్దాల సదానందం, నాగరత్నం, దైద శ్రీనివాస్, రవి, సురేష్ , ఉంగరాల కిరణ్, నాగరాజు మాదిగ నాయకులు పాల్గొన్నారు.



## విశాఖ ఎయిర్ పోర్ట్ లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సి ఏం రమేష్ ను కలిసిన జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం వార్తమిర్రర్ విశాఖ డెయిరీ లొ అవినీతి అక్రమాలు మీద పార్లిమెంట్ లో చర్చించాలని వినతిలి పాడి రైతుల పాల సేకరణ ధర తగ్గింపు విషయం పైన డెయిరీ ఉద్యోగుల సమస్యల పై పరిష్కారానికి చొరవ చూపాలని వినతిఇప్పటికే అసెంబ్లీ లో సభా సంఘం విచారణ నిర్ణయం తీసుకున్న అంశం తెలియజేసిన పీతల మూర్తి యాదవ్నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు ద్వారా విచారణ, సిబిఐ,ఈ డి, ఇన్కమ్ టాక్స్ సంస్థల ద్వారా విచారణ కోరాలని కోరిన పీతల మూర్తి యాదవ్సానుకూలంగా స్పందించిన ఎంపి సిఎం రమేష్పార్లిమెంట్ లో విశాఖ డైయిరీ అంశాన్ని చర్చిస్తానని తెలిపిన ఎంపి సిఎం రమేష్




## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుతో సీతాఫల్మండి లో బిజెపి శ్రేణుల సంబరాలు

సికింద్రాబాద్ ,వార్త మిర్రర్ నవంబర్ 23.... మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సికింద్రాబాద్ అసెంబ్లీ సీతాఫల్మండి డివిజన్లో కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సారంగపాణి, రవి ప్రసాద్ గౌడ్,కనకట్ల హరి, ప్రభు గుప్తా, మధ్యర్ల శ్యాంసుందర్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, సెతి మహేష్ ,అనిత , సాయి, దత్తు, రవీందర్, శ్రీనివాస్ చారి, అంబాల రాజేశ్వరరావు, రాము వర్మ, డివిజన్ అసెంబ్లీ జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపికి సినీ పరిశ్రమ తరలివస్తేనే మరింత మందికి ఉపాధి అవకాశాలు

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర ప్రదేశ్ సినీ పరి శ్రమ గా దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలిపవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో మెగా సంగీత విభావరిఆంధ్రప్రదేశ్ కు వీలైనంత త్వరగా సినిమా పరిశ్రమ తరలివస్తేనే మరింత మంది కళాకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏపి పిల్మ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ , ఉపకార్ ట్రస్టు ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు అన్నారు. శనివారం ఇక్కడ పౌరగ్రంధాలయంలో పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా సంగీత విభావరి కార్యక్రమానికి అచ్యుతరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఏపికి సినీ పరిశ్రమ తరలివచ్చే విధంగా కూటమి నేతలంతా కృషి చేయాలని కోరారు. అలాగే ఉత్తరాంధ్రలో కూడా సినిమా రంగానికి సంబంధించి అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయని వాటిని సినీ నటులు, దర్శక నిర్మాతలు సద్వినియోగం చేసుకోవడం వల్ల ఈ ప్రాంతం కూడా మరింత అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుందన్నారు. గౌరవ అతిధులుగా 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొని మాట్లాడుతూ నగరంలో నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించే కళాకారులను ప్రభుత్వంతో పాటు ఆర్థికంగా ఉన్న స్థితిమంతులు కూడా ఆదుకోవాల్సిన అసరం ఉందన్నారు. కళాకారులు నిరంతరం ప్రజలందరిని మెప్పిస్తున్నారని, అయితే వారికి కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ కళాపీఠం గౌరవ అధ్యక్షులు



గెంబలి జగదీష్ , అధ్యక్షులు మెరుపు వరప్రసాద్, కార్యదర్శి పీలా హరిప్రసాద్, కన్వీనర్ కె.ఇందిరా ప్రియదర్శినితో పాటు చెన్నా తిరుమల రావు, సన్ మూర్తి, ఇతర కళాకారులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా సంగీత విబావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది.

# మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య

## - సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు కక్ష కట్టారని సూసైడ్ నోట్

## - ఇంటికి దారి వదలాలని కోరితే పార్టీల నింద మోపారు

కల్వకుర్తి నవంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:-సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి (80) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.ఈ ఘటన శుక్రవారం కల్వకుర్తిలో జరిగింది.సూసైడ్ నోట్‌లోని వివరాల ప్రకారం.. కొండారెడ్డిపల్లిలో సాయిరెడ్డి ఇంటి ముందు ఇటీవల పశువైద్యశాల నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించారు.శుక్రవారం ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు అక్కడికి వచ్చారు.ప్రహరీ గోడ తన ఇంటి దారికి అడ్డంగా నిర్మిస్తారనే ఆందోళనతో సాయిరెడ్డి అక్కడే రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు.ఇది గొడవకు దారితీసింది. అధికారులిచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దారి కోసం ఆరు ఫీట్ల స్థలం వదులుతారని సాయిరెడ్డికి నచ్చజెప్పి వెళ్లిపోయారు.అనంతరం సాయిరెడ్డి కల్వకుర్తికి వచ్చారు. పంజుగుల రోడ్డులో పురుగుల మందుతాగి కింద పడిపోయారు. గుర్తించిన స్థానికులు ఆయన్ను కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అందించేలోపే సాయిరెడ్డి మృతి చెందారు. మనస్తాపానికి గురైన సాయిరెడ్డి 40 ఏళ్లుగా తమ ఇంటికి ఉన్న దారిని సీఎం సోదరులు తన మీద కక్ష కట్టి ఇంటి ముంగిట పశువుల దావాఖాన నిర్మించారని మరణవాంగ్మూలంలో పేర్కొన్నారు. తన ఇంటికి దారి ఉండద నే బాధతో చనిపోతున్నానని పేర్కొన్నారు. కాగా సాయిరెడ్డి ఆత్మహ్యా ఘటనపై కుమారుడు మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్‌ను నిపుణుల విశ్లేషణకు పంపి విచారణ చేపడతామని సీఐ నాగార్జున చెప్పారు. మరోవైపు.. సాయిరెడ్డి ఆత్మహత్యకు సీఎం రేవంత్ బాధ్యత వహించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వలబాల రాజు డిమాండ్



చేశారు. సీఎం సోదరులు అవమానించడం వల్లే సాయిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారని చెప్పారు. సాయిరెడ్డి సూసైడ్ నోట్. నేను పాంకుంట్ల సాయిరెడ్డి గ్రామంలో 40 ఏళ్ల క్రితం సొంతంగా ఇల్లు కట్టుకున్నా దారి కోసం ఇంటి ముందు ఉన్న ఒక పాడుబడ్డ బావిబొందను సొంత ఖర్చులతో పూడ్చుకొన్నాను. నా ఇంటికి పాల బూత్ పక్క నుంచి దారి చేసుకొన్నాను. ప్రస్తుతం సీఎం బ్రదర్స్ నా మీద కక్ష కట్టి నా ఇంటి ముందు పశువుల దవాఖానా కట్టారు.నేను ఎలాంటి ఆక్షేపణ చేయలేదు.దవాఖానా పక్క నుంచి నా ఇంటికి దారి వదలాలని కోరాను. నా ఇంటికి దారి ఇడుస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ నా మీద పార్టీల నింద మోపి నా ఇంటి దారికి అడ్డంగా గోడ నిర్మించటానికి పూనుకొన్నారు. నేను ఏ పార్టీ వ్యక్తిని కాదు. నాది ప్రస్తుతం దేవుని పార్టీ. కానీ,ఇలాంటి పరిస్థితి వస్తుందని అనుకోలేదు.నా ఇంటికి దారి ఉండదని అనుకోలేదు.అందుకే బాధతో చనిపోవుతున్నాను.



## తార్నాక లో ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్,, వార్త మిర్రర్ నవంబర్ 23... బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలను అందజేసి స్వీట్లను పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొన్నే సంపత్, మల్లి కంటి వీరన్న, రాజ్ కుమార్ ,మణికంఠ, పెయింటర్ శీను, గునిగంటి కేదారి, టెంపుల్ సాయి తో పాటు పలువురు పాల్గొన్నారు.




## చట్టాలపై అవగాహన కల్పించారు పోలీస్ కమిషనర్.శంఖబ్రత భాగ్చి

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం (సి ఐ డి ) అధిపతి శ్రీ రవిశంకర్ అయ్యన్నార్, అడిషనల్ డీజీపీ ఆదేశాలనుసారం, విశాఖపట్నం సిఐడి రీజనల్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో శనివారం సిఐడి ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ వన్డే అవేర్నెస్ క్యాంప్ ఎస్సీ, ఎస్టీ,..పి ఓ ఏ, యాక్ట్ 1989.ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్.పై అవగాహన కార్యక్రమం విశాఖ బీచ్ రోడ్డు ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ సాగరిక ఫంక్షన్ హాల్ లో జరిగింది ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్.శంఖబ్రత భాగ్చి,హాజరయ్య తోలుతుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం విద్యార్థులకు సిబ్బందికి పలుచట్టాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా గిరిజన హక్కులు మరియు చట్టాలపై జరగబోవు స్టేట్ లెవెల్ వన్డే వర్క్షాప్ లో భాగంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక చట్టం 1989 పై ప్రతి ఒక్కరు కూడా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశము ఎస్సీ, ఎస్టీ తెగల వారిపై జరిగే అత్యాచారాలను అరికట్ట మరియు ఎస్సీ, ఎస్టీ కేసులలో బాధితులకు తగిన రక్షణ పునరావాస సౌకర్యాలు కల్పించడం అన్నారు. ఈ చట్టం జమ్ము కాశ్మీర్ రాష్ట్ర మినహా భారతదేశము అంతటా వర్తిస్తుందని అన్నారు. చట్టంపై 2015 2018 సంవత్సరాలలో సవరణలు కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు సిఐడి అధికారులతో పాటు జిల్లాకు సంబంధించి ముఖ్యమైన అధి కారులు పాల్గొని విద్యార్థులకు గిరిజన తెగల హక్కులు మరియు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో సిఐడి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



## దివ్యంగులపై మానవతా దృక్పథం చాటుకున్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 23 == మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దన్నారం గ్రామానికి చెందిన దివ్యంగుడు కొంగర.సతయ్య గత కొన్నిరోజుల ముందు సబితమ్మ ని కలిసి నాకు ఒక కాలు లేనందున కర్రల సహాయంతో నవడం కాష్టంగా ఉంది నాకు మూడు చక్రాల వాహనం ఇప్పించాలని కోరగా మానవతా దృక్పథంతో ఆలోచించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి స్పందించి శనివారం ముడు చేక్రాల వాహనం అందజేశారు. సబితమ్మ కి ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని దివ్యంగుడు కొంగర.సత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిట్టల.పాండు .మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల.కామేష్ రెడ్డి మహేశ్వరం పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని విద్యార్థులను అభినందించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 23 ==

మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మాస్ గుడాలో ఉన్నటువంటి సంకల్ప్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఈరోజు గౌరవ నీయులు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.సంకల్ప్ కళాశాల సాధించిన రాష్ట్ర స్థాయి ఫలితాలతో పాటు కళాశాలలో నిత్యం జరిగేటువంటి యోగా మరియు ధ్యానం వంటి కార్యక్రమాల గురించి వారికి వివరించడం జరిగింది. సబితమ్మ విద్యార్థిని విద్యార్థులకు నేర్పుతున్న వాల్యూ ఎడ్యుకేషన్ మెచ్చుకుంటు విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించి వారిని భవిష్యత్తులో మీరు ఎం సాధిస్తారని అడుగుతూ దిశానిర్దేశం చేయడం జరిగింది.సబితమ్మ ని పరిచేయం చేసుకునే సదవకాశం కల్పించిన కామేస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం డి.కృష్ణా రెడ్డి ఈ .మాధుకర్ రెడ్డి ,డి.పవన్ శ్రీకాంత్ రెడ్డి కె.రాజేందర్ రెడ్డి , %వ%.రవీందర్ రెడ్డి , వీరితో పాటు మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్కెల.కామేష్ రెడ్డి ,ఏ. గీత తదితరులు పాల్గొన్నారు.



## 4వ డివిజన్ సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన చిగిరింత పారిజాత

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 23 == మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 4వ డివిజన్ బీఆర్ ఆర్ ఏంక్లేవ్ కాలనిలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్వే డేటా ఎంట్రీ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , నవంబర్ 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం చేపట్టిన సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో సేకరించిన సమాచారాన్ని పట్టణంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాల్లో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం, నాగార్జున డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాల, రీయాన్ బిఎడ్ కళాశాలలోని సిస్టంలలో నమోదు కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో 21,650 కుటుంబాలను సర్వే నిర్వహించారు. సర్వే పత్రాలను పెద్ద పెట్టెల్లో భద్రపరచి డేటా ఎంట్రీ కేంద్రాలకు తరలించారు. శనివారం కేంద్రాలలో సుమారు 5 కంప్యూటర్లను ఏర్పాటు చేసి సుమారు 5 కంప్యూటర్ ఆపరేటర్లతో నమోదు కార్యక్రమం ప్రారంభించారు. శనివారం విజేత డిగ్రీ కళాశాల, మండల పరిషత్ కార్యాలయం కేంద్రాలలో జరుగుతున్న ఎంట్రీ పనులను సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పరిశీలించారు. ఎంట్రీ శ్రద్ధగా తప్పులు దొర్లకుండా చేయాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీఓ మాతంగి రమేష్ ఉన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదిక అందించాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , నవంబర్ 23:-( వార్త మిర్రర్) ప్రతీ వారం అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో భాగంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, నేషనల్ హైవే అధికారులతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అలాగే రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మత్తు పనులు, లైటింగ్ ఏర్పాట్లపై ప్రతీ వారం పూర్తయిన పనులపై సమీక్ష అందజేయాలని సూచించారు.పనులు ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## విద్యామందిర్ స్కూల్ ఫౌండర్ డా.సాల్మాన్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిభిరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23...లాలాపేట్ లోని విద్యామందిర్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేషస్పందన వచ్చింది. స్కూల్ ఫౌండర్ డా. కె.ఇ. సాల్మాన్ స్మారకార్థం స్కూల్ ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రిసర్చ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన వైద్యశిభిరంలో స్థానికులకు ఉచితంగా గైనికాలజీ, కార్డియో, జనరల్, పిజిషియన్, ఈసీజీ వంటి సేవలను అందించారు. అవసరమైన వారికి విలువైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ వైస్ ప్రిన్సిపల్ షారోణ్ ప్రియదర్శిని, వైస్ ప్రిన్సిపల్ రీనా మాధురి, రత్నాకర్ మాట్లాడుతూ స్కూల్ ఫౌండర్ దివంగత డా. సాల్మాన్ స్మారకర్థం పేద, మధ్యతరగతి పిల్లల చదువుకోసం రాయితీ ఇచ్చేవారని వారి చదువుకోసం పరితపించేవారన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వాసుదేవ రెడ్డి, వరుణ్, మాధురి, రేణుక, కిమ్స్ సిబ్బంది విక్రమ్తో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

చింతపల్లి(వార్త మిర్రర్):

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ప్రముఖ వ్యాపార వేత్త, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వరికుప్పల వెంకట్ రాములు ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రం నందు వెంకట్ రాములు ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఒకరినొకరు తినిపించుకొని తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, ప్రజలకు మిఠాయిలు, పండ్లను పంచుతూ, సంబురంగా రవీంద్ర కుమార్ పుట్టినరోజును జరిపారు..ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు అయిన దేవరకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు